## బ్రాహ్మణురాలిగా పుట్టి బ్రాహ్మణుని పెళ్ళిచేసికొనియున్నాను.

నేను ఎం.జె., ఒక బ్రాహ్మణ కుటుంబములో పుట్టియున్నాను. నాకు నా కుటుంబమతము అంత ప్రాముఖ్యమైనది కాదు. నా అవ్వ, మత కార్యకలాపాలను చూచుకొనుచుండెడిది. కొన్ని సార్లు పిల్లలమైన మమ్ములను విగ్రహాలకు గౌరవార్థముగా తలలు వంచుమని అడుగుచుండెడిది. నేను దేవుడు ఎవరోయని ఆలోచించుచుండెడిదానిని. దేవుని తెలిసికొనుటకు ఈ ప్రశ్న మరియు అనేక ప్రశ్నలు నాకుండెడివి. ఒక రాయి, దేవుడు ఎట్లా అవుతాడు లేక మానవులు ఏ విధంగా దేవుని మరియు దేవతలను చేయగలరు? ఈ ప్రశ్న జవాబులేకుండ మిగిలిపోయినది.

నేను నా స్వంత కులమునకు చెందిన ఒక హైందవ కుటుంబములోనికి పెండ్లిచేయబడితిని. నా భర్త గొప్ప విగ్రహారాధికుడు. ఆయనతో దేవాలయములకు వెళ్ళినప్పటికి, నా మనస్సులో ఎంతో కలవరము పొంది ఎప్పుడునూ తృప్తిచెందలేదు. నాకు ప్రేమించే భర్త మరియు ఇద్దరు కుమారులు ఉన్నారు. అయిననూ, నా జీవితములో ఒక శూన్యమును అనుభవించుచుంటిని. నేను మౌనముగా నిజమైన దేవునికొరకు వెదకుచుంటిని. నా హృదయము నన్ను ఎప్పుడునూ విగ్రహాలను ఆరాధించనియ్యలేదు మరియు విగ్రహాలు ఆరాధించబడే దేవాలయాల లోపలి భాగములకు నా భర్తతో వెళ్ళుటకు దాదాపు మానివేసితిని.

1992వ సంవత్సరములో నా పెద్దన్నయ్య మరియు అతని కుటుంబము అమెరికానుండి మమ్మును దర్శించుటకు వచ్చిరి. అమెరికాకు చదువు కొరకు వెళ్ళిన నా పెద్దన్నయ్య ఇప్పుడు అక్కడ స్థిరపడినాడు. ఆయన యేసుక్రీస్తును అంగీకరించి క్రైస్తవుడయినాడు. ఆయన మాతోనుండినప్పుడు నాతోను నా కుటుంబముతోను యేసును గూర్చిన సువార్తను పంచుకొనియున్నాడు. ఆయన మారిన జీవితమును మరియు క్రీస్తులో ఆయనకుగల విశ్వాసమునకుగల శక్తిని చూచి ముగ్ధురాలినైతిని. విగ్రహాలను ఆరాధించుటద్వారా తప్పు చేస్తున్నానా లేక సరియైనది చేస్తున్నానా అనియాశ్చర్యపడుచుంటిని. దేవుడు తన్నుతాను బైబిలు ద్వారా బయలుపరచుకొన్నాడని, ఆయన కుమారుడైన యేసునందు విశ్వసించి ఈ

భూమిమీద దైవసంబంధమైన జీవితమును జీవించుటకు ఆయన మార్గము చూపించినాడని నా అన్నయ్య నాతో చెప్పెను. నాకొక బైబిలును పంపినాడు మరియు నేను బైబిలును చదువనారంభించితిని. యేసుని మరియు దేవుని గూర్చి ఎక్కువగా తెలిసికొనుటకాశించితిని.

కావున నేను క్రైస్తవులు ఆరాధనలో ఏమి చేస్తారో తెలిసికొనుటకు మరియు గమనించుటకు చర్చిలను దర్శించితిని. నా అన్నయ్య 1993లో నన్ను అమెరికాకు ఆహ్వానించెను. అక్కడ చేరిన తర్వాత నేను ఆయనతో చెప్పిన మొదటి విషయము నన్ను చర్చికి తీసికొని వెళ్ళుమని. మొట్టమొదటి ఆదివారము, నేను నా అన్నయ్యతో ఆయన చర్చికి వెళ్ళితిని. కాలిఫోర్నియాలోని డేవిస్‌లోగల గ్రేస్ వ్యాలి క్రిస్టియన్ సెంటర్‌లో ఆరాధన జరుగుచున్న సమయములో దేవుని ఆత్మ నా హృదయములో నేను నిజమైన మరియు సజీవుడైన దేవుని సన్నిధిలో ఉన్నానని నాతో చెప్పినది. నేను ఒక పాపినని గ్రహించి, అయిననూ యేసు నన్ను ప్రేమించుచున్నాడని, ఆయన మాత్రమే నా పాపములను క్షమించి నన్ను స్వతంత్రురాలినిగా చేయునని తెలిసికొంటిని. దీనిని నా అన్నతో పంచుకొనినప్పుడు, ఆయన క్రీస్తు సువార్తను వివరముగా నాతో చెప్పిన గ్రేస్ వ్యాలికి సీనియర్ పాస్టరైన రెవరెండ్ పి.జి. మాత్యు, " నీ భర్త ఒక బ్రాహ్మణుడు, నీవు యేసును నీ రక్షకుడు మరియు ప్రభువుగా అంగీకరిస్తే, ఆయన నిన్ను అంగీకరిస్తాడా?" అని అడిగెను. ఆయనకు నేనిచ్చిన జవాబు ఏదనగా, " నా దేవుడు నన్ను రక్షించి మరియు నన్ను గూర్చి జాగ్రత్త తీసికొంటాడు." పాస్టర్ మాత్యు మత్తయి సువార్త 11వ అధ్యాయము 28వ వచనమును నా కొరకు చదివిరి - " ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త ప్రజలారా నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతినను గ్రహింతును." అక్కడే, అప్పుడే నేను యేసును నా వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించితిని.

1993 సెప్టెంబరులో నేను క్రైస్తవురాలిని మరియు సజీవుడైన యేసు క్రీస్తు దేవుని బిడ్డనైతిని. అప్పటినుండి నా హృదయములో ఎంతో ఆనందము మరియు శాంతి ఉన్నది. అమెరికాలో నా సెలవులు అయిపోయిన తర్వాత నేను నవంబరు 1993లో ఇండియాకు ఒక మారిన వ్యక్తిగా తిరిగి వచ్చితిని. నేను నా విశ్వాసమును నా

భర్తతోను, నా ఇద్దరు కుమారులతోను పంచుకొని వారికొరకు ప్రార్థన చేయుటకారంభించితిని. నేను ఒంటరిగా ప్రార్థించుచున్నప్పటికిని, ఒక బ్రాహ్మణ కుటుంబములో క్రైస్తవ విశ్వాసము మరియు ఆచారములు కల్గిన ఒంటరి వ్యక్తిగా భరించే క్లిష్టమైన పరిస్థితులలో దేవుడు నాకు బలమును అనుగ్రహించెను. క్రీస్తులో నాకుగల విశ్వాసమునకు ఒక పరీక్షా సమయమిది. దేవుని కృప వలన నేను ఈ క్లిష్ట పరిస్థితులన్నిటిని అధిగమించాను. నా సహోదరుడైన పాస్టర్ మ్యాత్యూ మరియు గ్రేస్ వ్యాలి చర్చిలోని నా సహోదర సహోదరీలందరు నన్ను ప్రోత్సాహపరచి నా కొరకు, నా కుటుంబము కొరకు, క్లిష్ట పరిస్థితులన్నిటి మధ్య క్రీస్తులో విజయవంతమైన జీవితమును గడుపుటకు ప్రార్థించుచుండిరి.

దేవుడు నన్ను ఎన్నో విధాలుగా ఆశీర్వదించినాడు. నా భర్త మరియు నా ఇద్దరు కుమారులు 1996 ఫిబ్రవరిలో యేసును వారి రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించిరి. మేము కుటుంబ రీతిగా ఎంతో ఆనందముతోను, సమాధానముతోను మరియు ఐశ్వర్యముతోను జీవించుచున్నాము. మేము క్రీస్తులోనున్నాము. ఇప్పుడు కలకత్తాలోని చర్చిలో ఆరాధించుచున్నాము. మేము ప్రభువైన యేసునందలి విశ్వాసములో ఎదుగుచూ ప్రతిదినము విశ్వాసములో బలపడుచున్నాము. ఆశ్చర్యకరమైన విషయాలను జరిగించిన ప్రభువునకు స్తుతి కల్గునుగాక! మనలను గూర్చి చింతించే నిజమైన, సజీవుడైన దేవుని వెదకే నా స్నేహితులకు ఇది నా సాక్ష్యము. యేసు క్రీస్తే నా పాపములను కల్వరిలో ఆయనపై వేసికొని మరియు నాకు ఇప్పుడు శాంతిని, ఆనందమును అనుగ్రహించి పరలోకములో ఆయనతోకూడ ఎల్లప్పుడూ ఉండునట్లు చేసెను.

ఆమేన్!

ఎం.జె.,

కలకత్తా, ఇండియా.